# విశాఖలో ఏసిటి ఫైబర్‌నెట్ సేవలు ప్రారంభం

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఇంటి వద్దకు ఫైబర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో అట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ (ఏసిటి) మార్గదర్శకత్వంవహిస్తు, ఇంటర్నెట్ సేవలను అందించేవారిలో అత్యంత పెద్దదైన నాన్ టెల్కో సంస్థగా ఉందని ఏసిటి గ్రూప్ సిఇఒ బాలా మల్లాడి తెలిపారు. హోటల్ నోవొటెల్‌లో జరిగతిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖనగరంలో మార్కెట్‌ను విస్తరించడానికి ఎంతగానో ఆనందిస్తున్నామన్నారు. ఇంటర్నెట్ అందిస్తున్న ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ 4వ పట్టణం అవుతుందని వివరించారు. అంతేకాకుండా గ్రూప్ లెవెల్లో ఏడో పట్టణంగా విశాఖ అవుతుందని పేర్కొన్నారు. నెల్లూరు, ఏలూరు, వైజాగ్ వంటి నగరాల్లో అత్యంత ఆధ్యత గల ఎంఎస్ఒగా ఏసిటి పనిచేస్తుందన్నారు. ఏసిటి ఫైబర్‌నెట్‌ను ప్రారంభించడం ద్వారా అత్యాధునికమైన ఐదో సాంకేతిక పరిజ్ఞానాన్ని విశాఖకు తీసుకువస్తున్నామని